# இந்திய மலைவாழ் மக்களும் நாட்டுப் புறவியலும்

## பன்னாட்டுக் கருத்தரங்கம்

# Indian Tribals & Folklore

## (Inter Nationl Seminar)

Sept-2018

| பதிப்பாசிரியர்கள் | Editors |
|---|---|
| முனைவர் ப.சிவராஜி<br>தமிழ்த்துறைத் தலைவர்,<br>இசுலாமியாக் கல்லூரி (தன்னாட்சி), வாணியம்பாடி. | Dr. P.Sivaraji<br>HOD of Tamil<br>Islamiah College (A), Vaniyambadi |
| முனைவர் கோ.விசயராகவன்<br>இயக்குநர், தமிழ் வளர்ச்சித்துறை. சென்னை. | Dr. G.Vijaya Rahgavan<br>Director, Tamil Valarchi Thurai,Chennai. |
| முனைவர் ஞா.சுஜாதா | Dr.G.Sujatha |
| முனைவர் சா.அன்னபூர்ணா | Dr.Ch.Anna Purna |
| முனைவர் ஜி. பாஸ்கர் யாதவ் | Dr.G.Bhaskar Yadav |
| முனைவர் வனஜாஷி | Dr.Vanajakshi |
| முனைவர் மு.கோமதி | Dr.M.Gomathi |
| முனைவர் பா.வேலம்மாள் | Captain Dr. P.Velammal |
| பேரா.எம்.புஷ்பா | Prof.M.Pushpa |
| முனைவர் சு.இராஜா | Dr.S.Raja |



# நூல் விவரம்

நூல் பெயர் : இந்திய மலைவாழ் மக்களும் நாட்டுப்புறவியலும்
Indian Tribals & Folklore
உரிமை© : முனைவர் ப.சிவராஜி Dr.P.Sivaraji
வெளியீடு : 15-9-2018 தி.பி.2049 ஆவணி 30
மொழி : தமிழ்,தெலுங்கு, கன்னடம், ஆங்கிலம், இந்தி, உருது
Languages : Tamil, Telugu, Kanada, English, Hindi, Urdu

DR.P.SIVARAJI
HOD OF TAMIL
ISLAMIAH COLLEGE (A)
VANIYAMBADI, PIN – 635752, T.N

DR.Ch. ANNAPURNA
READER IN TELUGU
St.JOSEPH'S COLLEGE FOR WOMEN
VISAKHAPATNAM -4

DR.G. SUJATHA
HOD OF TAMIL
DKM WOMEN'S COLLEGE
VELLORE. T.N

TAMIL CHEMMAL CAPTON Dr.P.VELAMMAL
PRINCIPAL
TIRUNELVELI.

Prof. M. Pushpa
Dept. of Kanada
Vasavi Jnanapeetha F.G. College
Vijayanagar
Bangalore-40.

DR. G.VIJAYA RAHGAVAN
DIRECTOR
TAMIL VALARCHI THURAI
INTERNATIONAL INSTUITE OF TAMIL STUDIES
CHENNAI -8

DR.G.BHASKAR YADAV
DEPT OF TELUGU
OSMANIA UNIVERSITY
HYDERABAD. A.P

DR.M. GOMATHY
HOD OF TAMIL
C.KANDASWAMY NAIDU WOMEN'S COLLEC
CUDALOORE.

DR. VANAJAKSHI HALLIYAVAR,
HOD OF KANNADA
GOVT FIRST GRADE COLLEGE
RAJAJI NAGAR, BANGLORE – 10

S.Raja
HOD of Tamil
DonBosco Arts & Science College, Yelagiri

விலை : ரூ.1000/-
பக்கங்கள் : 21+1014 = 1035
ஒளியச்சு : சு.ஜெகவீரன், சரவணா கிராபிக்ஸ், வேலூர்.
செல்: 98658 20640.
பதிப்பகம் : பரிதி பதிப்பகம்-சோலையார்பேட்டை-635851
**Publication : Parithi Pathippagam, Jolarpettai-635851.**
**ISBN : 978-81-930-476-9-9**
நூல்கிடைக்குமிடம் : முனைவர் ப.சிவராஜி
தலைவர், ஏலகிரி பாரதி தமிழ்ச் சங்கம்
புதுநகர், வாணியம்பாடி - 635 752. வே.மா.
தமிழ்நாடு. பேசி 90958 31291.
**Dr. P.Sivaraji, President,**
**Yelagiri Bharathi Tamil Sangam,**
**New Town, Vaniyambadi,**
**Vellore Dist-635 752. Tamil Nadu.**

**ஆய்வுக் கட்டுரை கருத்துக்கள் கட்டுரையாளர்களைச் சாரும்.**
**கருத்துக்களுக்குப் பதிப்பகமோ தொகுப்பாசிரியரோ பொறுப்பல்ல.**

33. கொல்லிமலை அமைப்பும், அரசாட்சியும்
**முனைவர் சு.தாமரைச்செல்வி** ... 175

34. பளியர் பழங்குடியினர் திருமணவழக்காறுகள்
**முனைவர் சு.வேலாயுதன்** ... 182

35. கொல்லிமலை மக்களின் நாட்டுப்புற பாடல்கள்
**முனைவர். ஸ்ரீ.சசிகலா எம்.ஏ., எம்.பில்., பி.எச்.டி.,** ... 188

36. புனைவியல் நோக்கில் மலைவாழ் மக்களின் வாழ்வியல்
**முனைவர் ஞா.சுஜாதா எம்.ஏ., எம்.பில்., பிஎச்.டி.,** ... 194

37. தகடூர் மாவட்ட மலைவாழ் மக்களின்
நாட்டுப்புற இலக்கியம் ஓர் ஆய்வு
**ஆய்வுத்திறவர். தகடூர் தமிழ்க்கதிர்** ... 199

38. విశాఖ జిల్లా ఆదివాసీల మణిహారం థింసా నృత్యం
జి.సత్యశ్రీ పరిశోధకురాలు, తెలుగుశాఖ, ... 205

39. జానపద సాహిత్యం - స్త్రీల స్థితిగతులు
వ్యాసకర్త : శ్రీమతి రాజ్యలక్ష్మి, ... 208

40. ಬೈಲಪತ್ತಾರರ ಪೂಜಾ ವಿಧಾನಗಳು
NARAYANASWAMY Y ... 212

41. ಸುಡುಗಾಡು ಸಿದ್ಧರ ಹೆಣ್ಣು ಮತ್ತು ಕುಟುಂಬ
**Dr. M. VENKATARAMANAPPA** ... 217

42. ಬುಡಕಟ್ಟು ಸಮುದಾಯವಾದ ಗೊಂಬೆರಾಮ (ಕಿಳ್ಳೇಕ್ಯಾತ)ರ ವಸತಿ ಮತ್ತು ವಸ್ತ್ರ
Pro. M. C.LAKSHMAIAH ... 222

43. **ಸುಡುಗಾಡು ಸಿದ್ಧರ ಸ್ಮಶಾನ ಸಂಸ್ಕೃತಿ**
**KAVERAPPA.H.M** ... 226

44. ಸಿಂಧೋಳ್ಳ ಸಮುದಾಯದ ನೆಲೆ
**Dr. H V MUNINARAYANAPPA** ... 230

45. **ఎఱుకల తెగ – సామాజిక జీవన చిత్రణ**
**1. డా॥ చాట్ల కిశోర్. 2. డా॥ కె.సురేశ్ కుమార్** ... 234

46. గిరిజనుల సంస్కృతిలో వారి కళలు మరియు వివాహ పద్ధతులు - ఒక పరిశీలన
**– పొన్నెకంటి స్వప్న** ఎం.ఏ., తెలుగు, బి.ఇడి., ఎం.ఫిల్. ... 238

47. ಮ್ಯಾಸಬೇಡ ಬುಡಕಟ್ಟು ಮಹಿಳೆ
ಮಧು.ಬಿ.ಡಿ. ಸಂಶೋಧಕರು ... 243

# ఎఱుకల తెగ – సామాజిక జీవన చిత్రణ

1. డా॥ చాట్ల కిశోర్.
తెలుగు అధ్యాపకులు
కాకాని వేంకటరత్నం కళాశాల
నందిగామ.
కృష్ణాజిల్లా
ఫోన్ నెం. 986682054

2. డా॥ కె.సురేశ్ కుమార్
తెలుగు అధ్యాపకులు
టి.ఆర్.ఆర్. ప్రభుత్వం డిగ్రీ కళాశాల
కందుకూరు.
ప్రకాశం జిల్లా
ఆంధ్రప్రదేశ్

45

ఆంధ్రప్రదేశ్‌లో మైదాన ప్రాంతల్లో నివసించె ప్రధాన తెగలు ఎరుకల, యానాది, లంబాడీలు. ఆంధ్రప్రాంతాల్లో ఈ తెగలను 1956 నుండి షెడ్యూల్ తెగలుగా గుర్తించారు. 1977 నుండి అవిభాజ్య ఆంధ్ర ప్రదేశ్‌లో వీరిని గుర్తించారు. వీరిలో పందులను పెంచడం ప్రధాన వృత్తిగా చేపట్టిన ఎరుకలవారు గ్రామాలలోనే జీవిస్తున్నారు. వీరు ఇతర కులాలతో కలిసే జీవిస్తారు. ఈ తెగ దేశమంతా వ్యాపించి ఉన్నారు. మహారాష్ట్రలో వీరిని 'కైకాలులు' అంటారు. కర్ణాటకలో 'కొరిసెలు' అంటారు.

చరిత్రః-

ఆధునికకాలంలో చోరులుగా పిలవబడ్డవీరు నిజానికి చోరులుకారు. ఈ ఎరుకలు ప్రాచీనకాలంలో చాలా గౌరవప్రదమైన వృత్తిని నిర్వహించారని చెబుతారు. రాచరిక వ్యవస్థలో వీరు చారులుగా పనిచేసేవారు. రాజ్యంలో ఎక్కడ ఏం జరుగుతుందో తెలిసికోవడం, ప్రభువు గురించి, పాలన గురించి, ప్రభుత్వ అధికారుల గురించి ప్రజలేమనుకుంటున్నారో తెలిసికొని ఆ వార్తలన్నీ ప్రతినిత్యం ప్రభువు సన్నిధికి చేరవేయడం వీరి ప్రధాన విధి. చాణుక్యుడు రాజనీతిలో అష్టాంగాలలో ఒకటిగా పేర్కొన్న 'చారుచర్య' అనేగూఢచారి వ్యవస్థను వీరు సమర్థవంతంగా నిర్వహించేవారు.

వృత్తిః-

ఎరుకలు వేటమీద ఆధారపడి జీవించేవారు. ఉచ్చులు, బోనులు, బళ్ళాలు మొదలైన వేట సామాగ్రి ఎప్పుడూ ఎంట ఉంటుంది. ఉండేలు బద్దతో పిట్టలను కొట్టడంలో వీరికి వీరే సాటి. ఇది కాకుండా దేశవాళీ నాటుపందుల పెంపకం కూడా వీరి ముఖ్య వృత్తులలో ఒకటి. ఇంకా ఎరుకల వృద్ధులు , స్త్రీలు తట్టలు, బుట్టలు అల్లుతారు. వెదురుతో అనేక నిత్యావసర సామాగ్రిని వీరు తయారుచేసి, వీటిని అమ్ముకొని జీవిస్తారు. సమాజానికి నాగరికంగా కన్పిస్తూ బ్రతికే ఈ తెగకు సమాజం మొత్తం ఎంతో ఆతృతగా ఎదురుచూసి, వీరు చెప్పేదాన్ని తు.చ. తప్పకుండా పాటించే ఒక ఆకర్షణీయమైన వృత్తి వీరి సొంతం. అసలు ఈ వృత్తి మూలంగానే వీరిని ఎరుకలవారు లని అంటారని కొందరి భావన. అదే సోది చెప్పడం. అంటే వ్యక్తుల భూత భవిష్యత్తు, వర్తమానాలను చెప్పగలగడం. "సోదో సోది సోది చెబుతాం, ఎరుక చెబుతాం తల్లి" అంటూ తిరిగే వీరి పిలుపు విని అన్ని వర్ణాలలోని స్త్రీలు వీరిని ఆహ్వానిస్తారు. సోది చెప్పే స్త్రీలు, వారివేషధారణ, ఆ సమయంలో వారి సామాగ్రి చాలా చిత్రంగా ఉంటాయి. ప్రాచీన సాహిత్యంలో కూడా అనేక సందర్భాల్లో ఈ ఎరుకల సోది ప్రస్తావన ఉంది. యక్షగానంలో 'జక్కుల

పురంధ్ర' ప్రాముఖ్యత తెలిసింది. సోది చెప్పే స్త్రీ ములుకర్రకు మధ్యలో బుర్రకట్టి, దానికి పసుపు కుంకుమల బొట్లు పెడతారు. గవ్వలతో బుట్టలను తయారుచేసి దేవుని బుట్టగా దీనికి బొట్లుగా పెడతారు. బుట్టను ముందు పెట్టుకొని దాన్ని సోది చెప్పించుకునే వారి చేత చేతికి, భుజాలకి, ఛాతికి, నుదిటికీ తాకిస్తూ రాగయుక్తంగా దేవతలను స్తుతిస్తూ, సోది చెప్పించుకునే వారిచేతనే తెలివిగా అన్ని విషయాలను చెప్పస్తూ అవి తామే చెబుతున్నట్లుగా నమ్మిస్తూ, వారి చేత మెప్పులు పొంది, ధాన్యమో, డబ్బో, పాత వస్త్రాలో బహుమానంగా పొందుతారు. ఎరుకల స్త్రీల జీవితంలో ఇదో మరుపురాని ఘట్టం. సమాజం మొత్తం కులాల ప్రస్తావన లేకుండా స్త్రీలంతా సోదెమ్మకు మొక్కుతారు.

గోత్రాలుః-

ఎరుకల్లో ప్రధానంగా రెండు గోత్రాలు కన్పిస్తాయి. అవి సాతుపడి, కావాడి. వీటితోపాటు రెండు ఉప గోత్రాలు కూడా ఉన్నాయి. అవి ఒకటి కూతాడి గోత్రం. ఒక గోత్రం వధువు వారికంటే తక్కువ కులస్తుని పెండ్లాడితే, వారికి కలిగిన సంతానం – ఈ కూతాడి గోత్రంగా పరిగణిస్తారు. ఒక గోత్రం వధువు తమకంటే ఎక్కువ కులం వాణ్ణి పెండ్లాడినప్పుడు వారికి కలిగిన సంతానం 'మానపడి' గోత్రంగా పరిగణిస్తారు.

తెగలుః-

ఇక తెగల విషయానికి వస్తే, ఎరుకల్లో ప్రధానంగా మూడు తెగలు కన్పిస్తాయి. అవి కుంచె, ఉప్పె, అయ్యె. ఇవిగాక 'పరికుల' అనే నాలుగో తెగ కూడా కన్పిస్తుంది. వీరు తమను తాము పెద్దింటి గొల్లలుగా చెప్పుకొంటారు. సామాజికంగా తమని తాము గౌరవించుకోవాలనుకోవడమే దీనికి కారణం. అయితే వీరిని మిగతా ఎరుకలు పిరికిపందలుగా చూస్తారు.

వివాహాలుః-

ఎరుకల వారిలో సగోత్ర వివాహాలు నిషేధం. వీరి తెగలో ఆడపడుచుకి వివాహం కావాలంటే ముందు ఆ వధువు మేనమామ అనుమతి తీసికోవాలి. వీరిలో కూడా మేనరికాలు ఉన్నాయి. ఇక వివాహ సమయాల్లో మద్యపానం ఆనవాయితీగా ఉంటుంది. నిశ్చితార్థ సమయంలోనే ఇది ప్రారంభమౌతుంది. నాలుగు గోత్రాల పెద్దలంతా కల్లుముంత ముందు కూర్చొని ఉండగా వరుడు వధువు తండ్రికి ఓలీ ఇస్తాడు. వీరి వివాహాలకు ముహూర్తం ఎక్కువగా మిట్ట మధ్యాహ్నం చెట్టునీడ చెట్టు మీద ఉన్నప్పుడు ఉంటుంది. ఇక పెండ్లి విందుకు సంబంధించిన మరో విశేషం ఈ తెగలో ఉంది. పెండ్లి రోజున వరుడు స్వయంగా చురకత్తితో పందిని చంపాలి. దానిమాంసంతో బంతిని పెట్టాలి. ఇది చాలా ముఖ్యమైన తంతు ఇది జరగకపోతే ఆ పెండ్లి ఆగిపోయే పరిస్థితి కూడా వస్తుంది. ఈ తెగల్లో బహు భార్యత్వ సహజంగా ఉంటుంది. అలాగే బాల్య వివాహాలు కూడా తరుచుగా జరుగుతాయి. ఈ తెగల్లో వ్యభిచారానికి తావు లేదు. భార్యభర్తలు అన్యోన్యంగా ఉంటారు.

శిక్షలుః-

ఈ తెగవారు పేదరికం, నిరక్షరాస్యత మూలంగా అనేకమైన అనాగరిక సంప్రదాయాలను నమ్ముతారు. పెండ్లి సమయాల్లో మాట తప్పిన వరుడు కుల పెద్దల ముందు కాళ్ళు కట్టేసుకుని వారం రోజులు గడపడం, ఆ వారం వారు తాగినంత కల్లు పోయించడం, అలాగే మాట తప్పిన వ్యక్తులు గడ్డపలుగు, నూనె కుండలతో ప్రమాణాలు చేయడం వంటివి పాటిస్తారు.

ఎరుకల వస్త్రధారణః-

ఒకప్పుడు మగవారు లంగోటాల మాదిరిగా ఉండే గోచీలు, భుజాన కండువా, తలగుడ్డతో ఉండేవారు. సాధారణంగా తలకు నూనె రాయరు. అలాగే శుభ్రత విషయాల్లో కూడా శ్రద్ధ చూపరు.

ఆహారంః-

ఎరుకలు ప్రధానంగా మాంసాహారులు. పక్షులు, ఎలుకలు, పిల్లులు, కుందేళ్ళు, ఏదుపందులు, చేపలు వీరికి నిత్యం ప్రియమైన ఆహారం. వీరికి నక్క కూతలంటే అపశకునంగా భావిస్తారు. అందుకే అవి ఊళ వేసేముందే తమతమ భోజనాలు ముగించేస్తారు.

లిపిః-

ఎరుకల వారి భాషకు 'లిపి' లేదు. వీరి భాష తమిళభాషకు దగ్గరగా ఉంటుంది. ఈ తెగ వారంతా ఎక్కువగా తమ భాషలోనే వ్యవహారాలు సాగిస్తూ ఉంటారు.

దేవతలుః-

ఎరుకలు ప్రధానంగా పోలేరమ్మ, ముత్యాలమ్మ, మాలక్ష్మమ్మలను కొలుస్తారు.

నివాసంః-

ఎరుకలు ప్రధానంగా సంచార జీవులు. వీరు తమ పొట్ట గడుపుకోవడానికి ఒక్కోసారి అనేక ఊళ్ళు తిరుగుతారు. కనుక అతి తక్కువ సామాగ్రితో సంసారం సాగిస్తారు. ఒక కావడి, ఒక తట్ట, పసిపిల్లలకు జోలె, ఒక గాడిద, సాధారణంగా వారి యాత్ర ఇలా సాగుతుంది. ఒకవేళ ఒకే చోట నివాసం ఏర్పాటు చేసికొంటే ఒక గుడిశెలోనే వీరి జీవనం. ఆ గుడిశె ప్రక్కనే వారి సంపదగా భావించే పందుల సంత. వాటిని ఎవరైనా కాజేస్తారనే భయంతో వాటిని తమ పక్కనే ఉంచుకొంటారు. వాటితోనే వారి బ్రతుకంతా.

ఎరుకల వైద్యంః-

వీరికి ఏ మాత్రం నలతగా ఉన్నా ముందు అది కోపించిన తమ కులదేవత ఆగ్రహించిందని భావిస్తారు. అందుకే కుటుంబ సభ్యులకు ఎలాంటి జబ్బు చేసినా, వెంటనే తమ గుడిసె ముందు మహాలక్ష్మమ్మ, పోలేరమ్మ, ముత్యాలమ్మ వంటి గ్రామ దేవతల ప్రతిరూపాలను ఏర్పాటు చేసి వాటిని పూజిస్తారు. వాటికి పశుపక్ష్యాదులతో బలులర్పిస్తారు. ఆధునిక వైద్యం బహు తక్కువ.

ముగింపుః-

ఆధునిక కాలంలో ఎరుకల వారి జీవితం అనేక ఆటుపోట్లకు లోనైంది. ముఖ్యంగా వలస పాలన వారిని దొంగలుగా చిత్రించింది. వారిపై దొంగలనే ముద్రవేసి అనేక రకాలుగా శిక్షించింది. వారికి సాంఘీక భద్రత లేకుండా చేసింది. ఫలితంగా ఈ తెగవారు బ్రతుకు తెరువు కోసం చెట్టుకొకరు, పుట్టకొకరుగా చెల్లా చెదురై పోయారు. అయితే 1941లో ఆంధ్రరాష్ట్ర ఎరుకల మహాసభ ఏర్పడిన తర్వాత వీరి జీవితాలకు కొంత స్థిరత్వం ఏర్పడింది. ఆంధ్రదేశ మంతటా ఈ సంఘం విస్తరించింది. ఆంధ్రరాష్ట్ర ఎరుకల సంఘం పక్షాన తొలిగా 'ఎరుకల' అనే మాసపత్రిక, తర్వాత 'ఆదివాసి', 'గిరిజన జ్యోతి' వంటి పత్రికలు ఈ తెగవారి దుర్భర జీవితాలను మిగతా ప్రపంచానికి తెలియజేయడానికి ప్రయత్నించాయి.

ఉపయుక్త గ్రంథాలుః

1. భారతీయ గిరిజనులు - నదీంహస్నైన్.

ప్రచురణః- ఓరియంటల్ లాఙ్మన్

2. తెలుగు కథా సాహిత్యం - గిరిజన జీవితం

- డా॥ జి.శైలమ్మ

ద్రవిడ విశ్వవిద్యాలయం ప్రచురణ

3. శ్రీ చదల జానకీ రామారావు జీవనయాన సప్తతి

- సంకలంః- అద్దుమిల్లి పూర్ణచంద్రరావు

ప్రచురణ - ఆంధ్రరాష్ట్ర ఆదిమజాతి సేవక్ సంఘ్

4. ఆంధ్రుల సంస్కృతి, ఆచార్య ఖండవల్లి లక్ష్మీ రంజనం